విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 12 జనవరి 2024

8 పేజీలు

దర్శి నుంచి శివప్రసాద్‌రెడ్డి

- వైసీపీ మూడవ జాబితా విడుదల
- ఊహకందని మూడవ జాబితా
- గిద్దలూరు, మార్కాపురం, ఒంగోలుపై ఉత్కంఠ

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఊహలకు షాకిచ్చే విధంగా వైసీపీ మూడవ జాబితాను ఆ పార్టీ ముఖ్య నేతలైన బొత్స సత్యనారాయణ, సజ్జల రామకృష్ణారెడ్డి గురువారం రాత్రి ప్రకటించారు. మూడవ జాబితాలో 21 మందితో విడుదల చేసిన ఈ జాబితాలో ప్రకాశం జిల్లాకు చెందిన దర్శి నియోజకవర్గం నుంచి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేరు మాత్రమే ఉంది. అందరూ ఊహించినట్లు మార్కాపురం నుంచి జంకె వెంకటరెడ్డి పేరును ప్రకటించకపోవడం ఆశ్చర్యాన్ని కల్గించింది. గత వారం రోజుల నుంచి వైసీపీ మూడవ జాబితా ప్రకటిస్తారు ఆ జాబితాలో జిల్లాలోని దర్శి, మార్కాపురం, కనిగిరి పేరు తప్పకుండా ఉంటాయని ప్రకటించారు. చివరి క్షణం వరకు జాబితాలో మార్కాపురం నుంచి జంకె వెంకటరెడ్డి పేరు బలంగా వినిపించింది. అయితే ఫైనల్‌గా జాబితాలో జిల్లాకు చెందిన దర్శి నియోజకవర్గం నుండి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికే అవకాశం దక్కింది. మిగిలిన మార్కాపురం, కనిగిరి అభ్యర్థులను పక్కకు నెట్టారు. గత మూడు రోజుల నుంచి జిల్లాలో వైసీపీ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి, వైసీపీ అధిష్ఠానం సంప్రదింపులు జరిపినప్పటికీ ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ దొరకక పోవడంతో నిరాశకు గురైన బాలినేని జిల్లాలో మిగిలిన పేర్లు చర్చించకపోవడంతో మూడవ జాబితా జిల్లాకు చెందిన మిగిలిన నియోజకవర్గాల పేర్లకు అవకాశం దక్కలేదని భావిస్తున్నారు. మొత్తం మీద మూడవ జాబితాలో జిల్లాలో దర్శికి మాత్రమే దక్కింది. మిగిలిన ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం ఈ నాలుగు నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉండబోతుందన్న అనుమానాలు ఆ పార్టీ కేడర్‌లో ఉన్నాయి. గిద్దలూరు నియోజకవర్గం నుంచి వైసీపీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని ఇప్పటికే ప్రకటించారు. మార్కాపురం నియోజకవర్గం నుంచి స్థానిక ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డితో పాటు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి మధ్య పోటీ తీవ్రంగా ఉంది. ఈ ఇరువురితో ముఖ్యమంత్రి పిలిపించి మాట్లాడారు. ఇద్దరిలో ఎవరికి ఇచ్చిన సీటు కలిసి పనిచేయాలని సూచించారు. దానికి సరే అని బయటకొచ్చిన ఇరువురు అనంతరం నియోజకవర్గాల్లో రాజకీయ చతురత్వం ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో ఎవరికి సీటు ఇస్తే ఏం జరుగుతుందన్న అభిప్రాయానికి వచ్చిన అధిష్ఠానం మూడవ జాబితాలో మార్కాపురం నుంచి ఎవరు పోటీ చేస్తారనేదానిపై ప్రకటన వాయిదా వేశారు. కనిగిరి నుంచి బుర్ర మధుసూదన్ యాదవ్ పేరు ప్రస్తావనకే రాలేదు. ఒంగోలులో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ తీరుపట్ల అసంతృప్తిగా ఉన్నారు. బాలినేని ఒంగోలు నుంచి పోటీ చేస్తారా లేదా గిద్దలూరు నుంచి పోటీ చేస్తారా అనేదానిపై క్లారిటీ లేదు. దర్శి స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న కాపు సామాజిక వర్గానికి చెందిన మద్దిశెట్టి వేణుగోపాల్ కాదని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి అవకాశం కల్పించారు. మద్దిశెట్టి వేణుగోపాల్‌ను ఒంగోలు పార్లమెంట్ నుంచి బరిలో దింపాలని భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రస్తుత ఎంపీగా ఉన్న మాగుంట శ్రీనివాసరెడ్డికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టు ఇచ్చే అవకాశం లేదని ఇప్పటికే స్పష్టంగా ప్రకటించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఒంగోలు పార్లమెంట్ పరిధిలో కాపు లేదా బీసీ సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తుంది.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

16 నుంచి ప్రత్యక్ష పోరాటమే

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయసమతమైన డిమాండ్లను పరిష్కరించకపోతే జనవరి 16 నుండి ప్రత్యక్ష పోరాటాన్ని ఉధృతం చేస్తామని రాజకీయ పార్టీలు ,ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఈరోజు స్థానిక సుందరయ్య భవన్లో సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ అనీఫ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు రాష్ట్ర ప్రభుత్వ మొండివైఖరిని నిరసించాయి. తక్షణమే అంగన్వాడీలపై విధించిన ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశాయి. అంగన్వాడీలకు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించు కోవాలని ప్రభుత్వానికి సూచించాయి. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కామేపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఒంగోలు నగర అధ్యక్షులు మొలగా రమేష్, సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ,సిపిఎంఎల్ న్యూ డెమొక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి సుదర్శన్, లోక్సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు మిగతా 2 లో ...

యువతను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- ఏఐసీసీ ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాగూర్ ధ్వజం
- ఒంగోలులో కాంగ్రెస్ యువజన భేరీ ప్రారంభం

విశాలాంధ్ర-ఒంగోలు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యువతకు ఎనిమిది కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి నేటికీ అమలు చేయలేదని అదే బాటలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జాబ్ కేలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగులను మోసగించారని ఏఐసిసి ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ అన్నారు. నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం అనంతరం సభ నిర్వహించారు.ముందుగా పార్టీ కార్యాలయం చేసిన రాష్ట్ర నాయకులకు జిల్లా డిసిసి అధ్యక్షుడు ఈదా సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఐసిసి ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్, రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ నిరుద్యో గులకు ఉద్యోగాలు కల్పిం చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫల మైందన్నారు. తెలంగాణ విడిపోయిన సందర్భంగా ప్రత్యేక ప్యాకేజీ ప్రత్యేక హోదా విశాఖ రైల్వే జోన్ వెనుకబడిన ప్రాంతాల మిగతా 2 లో ...

అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శనీయుడు

కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శనీయుడని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ జీవిత చరిత్రపై సాంఘిక సంక్షేమ సాధికారతశాఖ,డిఆర్‌డిఏ అధికారులు గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించారు.అంబేద్కర్ జీవితంపై ఏర్పాటు చేసిన చిత్రాల ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ముందుగా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,ఎమ్మెల్యే కోన రఘుపతి ఘనంగా నివాళు లర్పించారు.సువిశాల భారతదేశంలో ఎన్నో సామాజిక వర్గాలు ఉన్నప్పటికీ ప్రజలంతా ఐకమత్యంతో ఉండడం రాజ్యాంగ ద్వారానే సాధ్యమని జిల్లా కలెక్టర్ చెప్పారు. పేదరికంలో జన్మించినప్పటికీ అన్ని పరిస్థితులను అధిగమించడం చదువుతూనే ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని నింపారన్నారు. ఇష్టంగా చదువుకుంటే ఎంత ఉన్నత స్థాయికి ఎదగవచ్చో చేసి చూపారన్నారు. విద్యావేత్తగా ఎదిగి దేశానికి అవసరమైన రాజ్యాంగాన్ని రూపొందించే డ్రాఫ్టింగ్ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించారని ఆయన తెలిపారు. ఎన్నోసార్లు చట్ట సవరణలు జరిగినప్పటికీ మిగతా 2 లో ...

పొలం వివాదంపై దర్శి డీఎస్పీ విచారణ

వివాదంలో ఉన్న పొలం, బైండోవర్ కేసులు తదితర నెలకొన్న సమస్యలపై దర్శి డీఎస్పీ హరినాథ్‌రెడ్డి గురువారం మండలంలోని దారంవారిపాలెం గ్రామంలో విచారణ చేపట్టారు. మన్నేపల్లి రెవెన్యూ పరిధిలోని 102/1 సర్వే నెంబర్ గల 797 ఖాతా నెంబర్ గల వ్యవసాయ భూమి గ్రామానికి చెందిన నూక తోటి గోవిందమ్మ సాగు చేస్తూ ఉండగా గ్రామానికి చెందిన కొందరు అడ్డుకోగా దీనిపై నూక తోటి గోవిందమ్మ కోర్టుకు వెళ్లడం, కోర్టు వీరికి అనుకూలంగా సమన్లు జారీ చేయడం, తదుపరి గ్రామస్తులు బెదిరించడంతో బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగింది.

అయినప్పటికీ కొందరు గ్రామస్తులు వీరిని అడ్డుకోవడంతో తిరిగి పోలీస్ స్టేషన్లో ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై దర్శి డిఎస్పి హరినాథ్ రెడ్డి గ్రామంలో పర్యటించి పూర్వపరాలపై విచారణ చేపట్టారు. అనంతరం ఎస్సీ వర్గానికి చెందిన నూకతోటి గోవిందమ్మకు మీకు తగిన రక్షణ కల్పిస్తానంటూ హామీ ఇచ్చారు.

విశాలాంధ్ర, తాళ్లూరు :

సంక్రాంతి సెలవుల్లో విషాదం

నీటి కుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండలం పాత గోళ్లవిడిపి గ్రామంలో ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి నార్నపాటి శివాంజి (8), నార్నపాటి సాయి (10) అనే చిన్నారులు మృతి చెందారు. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో నీటి గుంట దగ్గరకు వెళ్లి మిగతా 2 లో ...

జడ్పీ చైర్మన్‌ను ఆహ్వానించిన జడ్పీటీసీ

విశాలాంధ్ర-కొకకనమిట్ల : సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ఈ నెల 14 నుంచి గొట్లగట్టులో జరగనున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మను గురువారం కొనకనమిట్ల మండల జడ్పీటిసి సభ్యుడు అక్కి దాసరి ఏడుకొండలు వైసిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి కబాడీ పోటీలకు రావలసిందిగా ఆహ్వానిం చారు. జడ్పీటిసితో పాటు వైసీపీ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరు సంజీవరెడ్డి, గొట్లగట్టు ఉప సర్పంచ్ గాడి కోనేటిరెడ్డి, వద్దిమడుగు ఎంపీటీసీ చెక్కర వెలుగొండయ్య ఉన్నారు.

ఆదర్శనీయుడు

(మొదటిపేజీ తరువాయి)

భారతదేశం ఐక్యమత్యంగా ఉండేలా రాజ్యాంగాన్ని తయారు చేయడం ఎంతో గొప్ప విషయమని ఆయన అభివర్ణించారు. దేశానికి మార్గ నిర్దేశకులుగా చరిత్రలో నిలిచిపోయారని కితా బిచ్చారు. విద్యనభ్యసించడం ప్రారంభం నుంచి భారత రత్న అవార్డు సాధించే వరకు ఆయన చేసిన కృషి నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి మనమంతా పునరంకితం కావాలన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి చర్యలు తీసు కుంటున్నారని ఎమ్మెల్యే కోన రఘుపతి చెప్పారు. అంబేద్కర్ సేవలకు ప్రతిరూపంగా స్మృతి వనాన్ని నిర్మించడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ జీవిత చరిత్ర ఫోటో ఎగ్జిబిషన్లు,తదితర కార్యక్రమాలు నిర్వహించడం సంతోష దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకట రమణ,సాంఘిక సంక్షేమ సాధికారత శాఖ అధికారిని జె.రాజాదిబోరా, డిఆర్‌డిఏ పీడీ సి.హెచ్ కృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ, డిఎస్‌ఓ విలియమ్స్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

మహమ్మద్ రఫీ ,ఇండిపెండెంట్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి లుమాట్లాడుతూ అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని ఖండించారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు నార్నే వెంకటసుబ్బయ్య ,పౌర సమాజం జిల్లా కన్వీనర్ జీ నరసింహారావు ,పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, ఆల్ రిటైర్డ్ పర్సన్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాంబాబు మాట్లాడుతూ అంగన్వాడీల ఉద్యమానికి వివిధ తరగతుల ప్రజానీకం మద్దతు ఎల్లవేళలా ఉంటుందని ప్రకటించారు. సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై నిర్బంధం ప్రయోగించడాన్ని ప్రజాతంత్ర వాదులందరూ ఖండించాలని కోరారు. పిడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పద్మ, ఏ ఎఫ్ టు యు జిల్లా కన్వీనర్ ఎమ్మెస్ సాయి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం, ఐద్వా జిల్లా కార్యదర్శి కే రమాదేవి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెవిఫ్ బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లాకు అధ్యక్షులు జి విజయ్, ఆవాజ్ ఒంగోలు నగర అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, న్యాయవాదుల సంఘం నాయకులు ఏ రాఘవులు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తంబి శ్రీనివాసులు మాట్లా డుతూ అంగ న్వాడీలు తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాన్ని కొనసాగించాలని సూచించారు.

సంక్రాంతి సెలవుల్లో విషాదం

(మొదటిపేజీ తరువాయి)

ఆడుకునే సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు మృతదేహాలను చూసి భోరున విలపించారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పారిశుద్ధ్య కార్మికుల సమ్మె విజయవంతంపై హర్షం

- స్వీట్లు పంపిణీ చేసిన సీపీఐ నేత సింగరకొండ
- ఇచ్చిన హామీని గడువులోగే నెరవేర్చకుంటే మరోసారి సమ్మె

విశాలాంధ్ర - బాపట్ల : తమ డిమాండ్ల సాధన కోసం గత వారం రోజుల నుంచి సమ్మె చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం చర్చించి డిమాండ్లు నేరవేర్చానని హామీ ఇవ్వటం హర్షణీయం అని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. పట్టణంలోని జమ్ములపాలెం ఫ్లైఓవర్ సమీపంలో రైతు బజార్ వద్ద కార్మికులతో కలిసి సింగంకొండ స్వీట్లు పంచి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ అనునిత్యం ప్రజల సౌలభ్యం కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఏ పరిస్థితుల్లోనైనా విశ్రమించ పనిచేసే కార్మికులను ప్రభుత్వం విస్మరించటం సరికాదన్నారు. కార్మికులు సమస్యలను, కోరిన వాగ్ధానాలు న్యాయమైనవే అని ప్రభుత్వం తప్పక నెరవేర్చాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. కార్మికులు సమ్మె చేస్తున్న కారణంలో గురువారం రాత్రి మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ నేతలతో ఇతర సంఘాలతో మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్‌బాబు, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణా రెడ్డి స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మితో చర్చలు జరిగి అంగీకరించటం శుభపరిణామన్నారు. రూ.15 వేలు ఇస్తున్న వేతనాన్ని రూ. 21 వేలు సాధించు కోగలిగామని తెలిపారు. పీఆర్సీలో ఫిట్మెంట్ కనీసం 30 శాతం ప్రకటిస్తే రూ.6 వేలు వేతనం కార్మికుడికి పెరుగుతుందన్నారు. హెవీ,లైట్ వెహికల్ డ్రైవర్లకు 24 వేతనం వచ్చేలా చేశామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకోవాలని సింగరకొండ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్, సీపీఐ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు దుండి కనకారెడ్డి,మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల జిల్లా అధ్యక్షులు డీవీ సుబ్బారావు తదితరులున్నారు.

యువతను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి పూర్తి హామీ ఇచ్చిందని ఈ 10 సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ తర్వాత అధికారంలో ఉన్నప్పుడు వాటి గురించి పోరాటం చెయలేదని అన్నారు. వైసీపీ ఎంపీ లు ఎక్కువ మంది సభ్యులు ఉంటే హోదా తెస్తామని చెప్పిన జగన్ ప్రభుత్వం మెజార్టీ ఉన్న తర్వాత ఎందుకు మాట్లడలేక పోయింది అని అన్నారు. జగన్ ప్రభుత్వం బిజెపికి ఎన్డీఏలో తెర వెనక మద్దతు ఉందని విమర్శించారు. రాజశేఖర్ రెడ్డి మరణం ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని గతంలో మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు మాట్లాడలేదు, వారి బాబాయి వివేకానంద హత్య గురించి ఎందుకు ఇప్పుడు మాట్లాడటం లేదు అంటే మాకు కూడా సందేహాలు ఎక్కువవుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పించాలని యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే యువజన భేరీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఒంగోలు రావడం జరిగిందని ఆయన తెలియజేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం నుంచి ఆయన కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డి పార్టీలో చేరిందని ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ గర్గ్ రాహుల్ గాంధీ సోనియా గాంధీ సూచనల మేరకు నడుచుకుంటామని ఆంధ్రప్రదేశ్లో మరల పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని అందులో భాగంగానే చాలామంది లౌకికవాదానికి కట్టుబడిన వారు తిరిగి పార్టీలోకి చేరుతున్నారని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నిన్న కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయనకు స్వాగతం పలికారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అని నినాదంతో ప్రజల్లోకి వెళతామని అని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, సిరివెళ్ల ప్రసాద్ వీరప్పన్ జెడి శీలం మస్తాన్ గౌతం పద్మశ్రీ రామారావు మధు,కోర్రి వినయ్ కుమార్, సంజీవ్ రెడ్డి, శ్రీపతి సతీష్, ఉండండి మల్లికార్జున్, ప్రసన్నకుమార్ రాజు, నాగలక్ష్మి, శివార్జున్, దాసరి రవి, గౌస్,తదితరులు పాల్గొన్నారు. పశ్చిమ ప్రాంతం ఎర్రగొండపాలెంకు చెందిన డాక్టర్ అనిల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు 250 మంది అనుచరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు . అలాగే మార్కాపురం నుంచి కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కలెక్టరేట్ చర్చి సెంటర్ వద్ద నుంచి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అద్దంకి బస్టాండ్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం అద్దంకి బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నాయకులు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సిరివెళ్ల ప్రసాద్, మెయ్యప్పన్, పద్మశ్రీ, జాంగా గౌతమ్ ,కొరివి వినయ్ కుమార్, రాకేష్ రెడ్డి, తాంతియాకుమారి,రామారావు,దివార్జున్, రవి పాల్గొన్నారు.

ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు

విశాలాంధ్ర-వెలిగండ్ల : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా ఎస్మా చట్టాన్ని ఎలా ప్రయోగిస్తారని ప్రకాశం జిల్లా సిఐటియు అధ్యక్షులు కాలం సుబ్బారావు అన్నారు. గురువారం మండలంలోని అంగన్వాడీ కార్యాలయం నందు 31వ రోజు నిరాహార దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన వాడీలు దేశవ్యాప్తంగా కోటి మంది కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్నారని వీరు విద్యవైద్యము, సమాజాభివృద్ధికి పేదరిక నిర్మూలన, పౌష్టికాహారం తదితర సేవలతో కోట్లాదిమంది సామాన్య, దిగువ, మధ్యతరగతి ప్రజానీకానికై సేవలందిస్తున్నారని వారిలో అంగన్వాడీలు రాష్ట్రంలో 257 ప్రాజెక్టుల్లో 5605 సెంటర్లలో లక్ష ఆరువేల మంది పనిచేస్తున్నారని వారికిచ్చే గౌరవేతనం 11,500, ఆయాలకు 7000తో ఎలా పూట గడుస్తుందని అన్నారు రాష్ట్రంలో అంగన్వాడీ లు వారి సమస్యల పై 18 డిమాండ్లతో డిసెంబర్ 12 నుంచి నిరవధిక సమ్మెకు దిగవలసి వచ్చిందని, ప్రభుత్వము చర్చలకు నాలుగు సార్లు పిలిచారని ప్రధాన డిమాండ్లు వదిలేసి ఆర్థిక భారము లేనివి నాలుగు జీవోలు ఇచ్చారని, వాటిలో అంగనవాడి సహాయకులకు అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతి కల్పించడం వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచటం, అంగన్వాడి కార్యకర్తలకు టిఎ, డిఎ అంగన్వాడి సహాయకులకు మూడు నెలలకు ఒకసారి డిఏలు ఇవ్వడానికి, కార్యకర్తలకు అంగన్వాడి కేంద్రాల అద్దెలు, పరిపాలన ఖర్చులు, నీరు, విద్యుత్తు చార్జీలు, చీపుర్లు, ఫినాయిల్, మరమ్మత్తులు గ్యాస్ ఉచితంగాను గ్రాడ్యుటి మినీ అంగనవాడిని మెయిన్ సెంటర్‌గా మార్చాలని ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని తదితర సమస్యలు పరిష్కరించకుండా ఏ విధంగా ఎస్మా ప్రయోగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కంటపల్లి శ్రీనివాసులు మండల సిఐటియు నాయకులు రావెళ్ల మాలకొండయ్య టంగుటూరు మద్దిపాడు వెలిగండ్ల ప్రాజెక్టు అధ్యక్షులు రాధమ్మ, దొడ్డ హైమావతి, కోటపాటి సుధారాణి, మద్దిరాల భాగ్యలక్ష్మి, యేష పోగు విలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు 147 మంది హాజరు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక గౌతమి డిగ్రీ కళాశాలలో నరసరావుపేటకు చెందిన కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ వారు గురువారం నిర్వహించిన మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు 147 మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల అడ్మిన్ నాని తెలిపారు. ఈ పరీక్ష ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతులపై ప్రోత్సాహక బహుమతి అందచేస్తారని తెలిపారు. అదే విధంగా ఏప్రిల్ నెలలో రెండో పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణు లైన వారికి స్కాలర్‌షిప్ అందజేయనున్నట్లు నాని వివరించారు. పరీక్షా కేంద్రం లో సౌకర్యాలను ప్రిన్సిపల్ గోపి కల్పించగా, ప్రభుత్వ వైద్యాధికారి సునతీ విద్యార్థుల కోసం ఏఎన్ఎం క్రిష్ణకుమారిని అందుబాటులో ఉంచారు. ప్రిన్సిపల్ గోపి, అడ్మిన్ నాని, వైస్ ప్రిన్సిపల్ రామయోగి, అధ్యాపకులు దేవదానం పాల్గొన్నారు.

కోడిపందేలు, పేకాట ఆడితే కఠినచర్యలు తప్పవు

కంభం ఎస్ఐ పులి రాజేష్

విశాలాంధ్ర-కంభం : సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా, కంభం ఎస్ఐ పులి. రాజేష్ మాట్లాడుతూ ముందుగా కంభం మండల ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు, సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడలు అనే పేరుతో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని మండల ప్రజలను హెచ్చరించా రు. కోడి పందేలు, పేకాట,నిర్వహకుల పై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని, కంభం మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, సంతో షంగా మీ కుటుంబాలతో పండుగ జరుపుకోవాలని తెలిపారు.

పంటలు ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు రబీలో రకరకాల పంటలు వేశారని ఆ పంటల వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మండలంలోని ఉల్లగల్లు, కెల్లంపల్లి గ్రామాలలో గురువారం పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనగ ,మినుము పంటలలో అక్కడక్కడ సెనగ పచ్చ రబ్బరు పురుగు ఆశించిందని వాటి నివారణకు నోవాట్యా రాన్(రీమాన్) 200 ఎంఎల్ ఎకరానికి లేదా ఫ్లూ బెండ మైన్ లేదా డెల్టామిత్రన్ 125 మిల్లీలీటర్లు ఎకరానికి పిచికారి చేసుకోవడంతో నివారించునని అన్నారు. వ్యవసాయ సహాయకులు ఆంజనేయులు, గిరిలు పాల్గొన్నారు.

'ఆడుదాం-ఆంధ్రా' పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీలోని ఒకటో సచివాలయంలో గురువారం ఆడుదాం ఆంధ్రా పోటీలను మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు క్రికెట్ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలోని యువతను క్రీడల్లో రాణించే విధంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి క్రీడలను ప్రోత్సహించడం అభినందించే విషయం అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి,ఆరోగ్యానికి దోహదపడతాయన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు దాసరి మురళీకృష్ణ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫోన్‌పేతో ఘరానా మోసం

- బెంబేలెత్తుతున్న ప్రజలు
- పరువు పోతుందని పోలీసులకు ఫిర్యాదు చేయలేదు

విశాలాంధ్ర-టంగుటూరు: టంగుటూరు, సింగరాయకొండ చుట్టుపక్కల గ్రామాలలో కొందరు యువకులు ఫోన్‌పేతో ఘరాణా మోసాలకు పాల్పడుతున్నారు. చిన్నచిన్న దుకాణాలు, పెట్రోల్‌బంకుల్లో పనిచేసే వారిని లక్ష్యంగా చేసుకుని వారి దుర్వ్యసనాల కోసం సాంకేతికతను అడ్డుపెట్టుకుని పెట్రేగిపోతున్నారు. మంగళవారం సింగరాయకొండలో ఇలాంటి మోసం ఒకటి బయట పడింది. దాని కంటే ముందు టంగుటూరు మండలం ఐఓసి వద్ద ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, స్థానిక ఐఓసి వద్ద బిపిసి పెట్రోల్‌బంకులో పనిచేస్తున్న సురారెడ్డిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తిని గుర్తుతెలియని యువకుడు ఫోన్‌పె చేస్తాను క్యాష్ ఇవ్వమని అడిగి క్యాష్ తీసుకుని ఉడాయించాడు. శనివారం రోజు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో డ్యూటికీ వచ్చానని, సుమారు 20 సంవత్సరాల వయసు ఉన్న యువకుడు తనవద్దకు వచ్చి ఫోన్‌పే చేస్తాను క్యాష్ ఇవ్వమని అడిగాడు. ఇప్పుడే డ్యూటీ ఎక్కాను ఇంకా నగదు రాలేదని చెప్పాను. తొందరగా ఆసుపత్రిలో మా అమ్మ ఉంది. మందులు తీసుకువెళ్లాని బ్రతిమిలాడటంతో నా వ్యక్తిగత డబ్బులు ఇచ్చానని తెలిపాడు. కానీ ఆ యువకుడు ఫోన్‌పే చేసానని చెప్పి, పెమెంట్ సక్సెస్‌ఫుల్ అని చూపించాడు. పెట్రోల్ బంకులో డ్యూటీ వెళల్లో సెల్‌ఫోన్‌లు దగ్గర ఉంచుకోరు, ఆఫీసులో కి తన సెల్‌ఫోన్ లో చూసుకోగా ఫోన్‌పే లో డబ్బులు రాలేదని గమనించి ఆ యువకుడికి తెలియజేద్దామని బయటకు వచ్చి చూడగా అతను అప్పటికే అక్కడ నుండి ఉడాయించాడు. వెంటనే తనతోటి సిబ్బందికి తెలియడంతో ద్విచక్రవాహనాలపై టోల్‌గేట్ దాకా వెంబడించారు, ఆ యువకుడి వారికి దొరకకుండా సింగరాయకొండ వైపు పారిపోయాడు. మంగళవారం సింగరాయకొండలో ఇదేతరహ ఘటన జరిగిందని సోషల్‌మీడియాలో రావడంతో సూరారెడ్డిపాలెం వ్యక్తి తెలిసింది. అదే పచ్చరంగు స్కూటీ, కానీ వెరే యువకుడు అని అర్థమయ్యింది. స్థానికులమే అని నమ్మకం కలిగించడాని వారు టీషర్టు, మోకాళ్లవరకు షార్ట్‌లు ధరించి ఉండటం గుర్తించాల్సిన విషయం. ఆ యువకులు ముందుగానే ఫోన్‌పేలో పేరు ఏముంటుందని సదరు వ్యక్తిని అడిగి తెలుసు కుంటారు, స్మార్ట్‌ఫోన్‌లలో వివిధరకాల ఫోటోఎడిటింగ్ యాప్స్ ద్వారా, ఆ

వ్యక్తి పేరును ఎడిటింగ్ చేసి పేమెంట్ సక్సెస్‌ఫుల్ అనే ఫోన్‌పే సందేశాన్ని చూపించి ఉడాయిస్తుంటారని మోసపోయిన కొందరు వాపోతున్నారు. ఈ తరహా మోసాలు టంగుటూరు పరిసరప్రాంతాలలో జరుగుతున్నాయని ప్రజలు అనుకుంటున్నారు. సూరారెడ్డిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి తాను మోసపోయాను అని వేరే ఎవరికైనా తెలిస్తే పరువుపోతుందని పోలీసులకు ఫిర్యాదు చేయడానికి నిరాకరించాడు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, బాధితులకు పోలీసులు అండగా ఉండాల్సినవసరం ఉంది. జిల్లాకు ఎస్పీ శ్రీమతి మల్లిఖార్గే వచ్చిన తరువాత అక్రమ మద్యం, ఇసుక మాఫీయాలమీద ఉక్కుపాదంతో మోపోతున్నారు. ఇలాంటి ఖిలాడీల పట్ల కూడా దృష్టిసారించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

31వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

విశాలాంధ్ర-ఒంగోలు: అంగన్వాడీ సమ్మె 31 వ రోజుకు చేరుతుంది. ఈ సమ్మెకు ఎర్రగొండపాలెం ప్రాజెక్టు నుంచి 24 గంటల దీక్షకు అంగన్వాడీలు వచ్చారు ఈ దీక్షలను రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ నాయ కులు వాసుదేవరావు ప్రారంభించారు. ప్రభు త్వం అంగన్వాడీలను పండగ రోజుల్లో కూడా బజారున పడేయడం అన్యాయమని వెంటనే సమస్యల పరిష్కరించాలని, నెల వేతనం రూ.26,000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని మీ సమస్య పరిష్కారం మీకు అండగా ఉంటామని అన్నారు. అధ్యక్షులు సుదర్శన్ అంగన్వాడీ లేక సమ్మెకు మద్దతు తెలియజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు కాంపియా, టౌన్ అధ్యక్షులు నాగలక్ష్మి,అంగన్వాడి సమ్మెకు మద్దతు తెలియజేసి ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి , తమిళనాడు పార్లమెంట్ సభ్యులు ఆంధ్రప్రదేశ్ పరిశీలకులు మాణిక్యం ఠాకూర్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు

పిడుగు రుద్రరాజు , జిల్లా అధ్యక్షుడు ఇదా సుధాకర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు అందరూ సంఘీభావం తెలియజేశారు. మాణిక్యం టాగూర్ మాట్లాడుతూ అంగన్వాడీలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.18000 ఇస్తామని హామీ ఇచ్చింది. అలాగే ఏపీలో కూడా ఇవ్వాలని, సీఎం జగన్మోహన్ రెడ్డి హిట్లర్ పరిపాలన లాగా కాకుండా ప్రజా పాల న చేయాలని, మేమంతా అండగా ఉంటామని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అంగన్వాడీలకు మద్దతు తెలియజేస్తుందని అన్నారు.

రెడ్ స్టార్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు: రెడ్ స్టార్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఒంగోలులోనే మంచి పుస్తకం షాప్ దగ్గర ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమవరపు సుబ్బారావు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కమ్యూ నిస్టు విప్లవకారుల గొంతుక పీడిత ప్రజల పోరాటాల కరదీపిక అయినా రెడ్ స్టార్ పత్రిక ఢిల్లీ కేంద్రంగా నడుస్తూ ఉంది. నూతన సంవత్సర క్యాలెండర్ చారిత్రక పోరాటాల యోధులు ఫోటోలు జనన, మరణ తేదీలతో క్యాలెండర్ ప్రచురించడం జరిగిందని అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ జాతీ యోద్యమ వీరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిస్టు నాయకులు సామాజిక ఉద్యమ కారులు తేదీలతో ఫోటోలతో రెడ్ స్టార్ క్యాలెండర్ ప్రచురించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ క్యాలెండర్‌ను ఉద్యమకారులందరూ తమ దగ్గర

ఉంచుకోవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావల్ సుధాకర్ రావు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తోరటి ఆనంద్ రెడ్ స్టార్ నాయకులు పిన్నికి శ్రీను కే ఎన్ పి ఎస్ జిల్లా కార్యదర్శి ఎం జార్జి బహుజన ఉద్యోగుల సం ఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ఏ సలార్ ఐ ఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం ప్రజాస్వా మ్యవాదులు ఆవుల సుబ్రహ్మణ్యం, విశ్వమాన సంక్షేమ సంఘం అధ్యక్షులు కొటారి జనార్ధన్, సాంసన్, వెంకటేశ్వర్లు తదితర సంఘాల నాయకులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజక వర్గంలోని అక్కాయపాలెం గ్రామంలో రూ. 50 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి శుక్రవారం ప్రారంభించనున్నారు. గ్రామం లో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్‌ల సహకారంతో 2019 నుండి 2024 వరకు రూ. 5 కోట్ల 55 లక్షలతో చేసిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరించ నున్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వైకాపా నాయకులు జంగిలి వెంకట రామారావు కోరారు.

డాక్యుమెంటు పోయినవి

గుర్రం కళావతి భర్త: రమేష్ బాబు అలియాస్ రమేష్ (లేటు) అను నేను బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం బోలాయపాలెం గ్రామం నివాసినైయున్నాను. బోలాయపాలెం గ్రామం నుండి కర్లపాలెంకు ఆటోలో ప్రయాణం చేయుచుండగా డాక్యుమెంట్లు పోయినవి. **డాక్యుమెంటు నెంబరు : 767/2001. యొక్క సర్వే నెంబరు : 336 - 4 లో 1.18 1/2 శెంట్లు,** ఎంత వెతికినసూ కనబడటం లేదు. ఎవరికైనా దొరికిన ఎడల **8019400406** నెంబరుకు తెలియజేయగలరు.

లింకు డాక్యుమెంట్లు పోయినవి

ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలో నివసిస్తున్న **పువ్వాడి లక్ష్మయ్య** S/o. **ఎర్రయ్యకు** సంబంధించిన **సర్వేనెంబర్ 388,389 సర్వే నంబరుకు సంబంధించి డాక్యుమెంట్** నెంబర్లు (1) 886/1995 (2) 891/1995 పొలం **లింకు డాక్యుమెంట్లు ది.07.12.2023** తేదీన ద్విచక్ర వాహ నంపై ఇంటి దగ్గర నుంచి కనిగిరి సబ్ రిజిస్టర్ ఆఫీస్‌కు వస్తుండగా మార్గ మధ్యలో పోయినవి. కావున ఎవరికైనా లింకు డాక్యుమెంట్లు దొరికిన యెడల కింది అడ్రస్‌కు తెచ్చి ఇవ్వగలరు.

పువ్వాడి లక్ష్మయ్య, S/o. ఎర్రయ్య,
డోర్ నెంబర్ - 8/125 ఏబిసి , 8వ వార్డు.
ముక్కు కాశిరెడ్డి బజార్. కనిగిరి ప్రకాశం జిల్లా

మిరప పంటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని వెళ్ళుపల్లి గ్రామంలోని మిరప పంటను గురువారం ఉద్యాన శాఖ అధికారి విష్ణు ప్రియ పరిశీలించారు. తామర పురుగుల మరియు వైరస్ తెగుళ్లు ఎక్కువగా ఆశించినట్లు ఆమె తెలియజేశారు. తామర పురుగులు ఆకుల అడుగున ఉండి రసం పీల్చడం వలన ఆకుల పైకి ముడుచుకు పోతాయి మరియు తెల్ల దోమల వలన వైరస్ వ్యాప్తి చెందుతుంది అని తెలియజేశారు. వాటి నివారణకు పొలంలో ఎకరానికి 20 చొప్పున పసుపు మరియు బులుగు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వేప నూనెను 5 ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవడం వలనపురుగులను గుడ్లదశలోనేనివారించవచ్చనితెలియజేశారు. సూక్ష్మ పోషకాలను అందించడం కోసం ఫార్ములా 6 లీటర్‌కు ఐదు గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికే సిబ్బంది మహమ్మద్ నూర్ మరియు రైతులు పాల్గొన్నారు.

గొట్లగట్టులో 14 నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్స్‌లో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు ఉభయ ప్రకాశం జిల్లాల జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా 25 వేల రూపాయలను వైకాపా మండల కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి రెండో బహుమతి 20వేలన పొదిలి రంజిత్ కుమార్ మూడో బహుమతి 15 వేల రూపాయలను మండల సచివాలయ కన్వీనర్ ఏ వన్ కాంట్రాక్టర్ సూరవరము పెద్ద వెంకటరెడ్డి నాలుగో బహుమతి 1000 రూపాయలను కరబర్ల రాజేష్‌లు అందజేయనున్నారు ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేయించుకోవాలని వివరాలకు 9912312365, 9505954190 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎంపీటీసీ స్వామి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం గ్రామంలో గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో మెగా క్రికెట్ టోర్నమెంటుకు ముఖ్య అతిథులుగా నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి పాల్గొని వారి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ నిర్వహించి మెగా క్రికెట్‌ను ప్రారంభించడం జరిగింది. కమిటీ సభ్యులు తదితర ప్లేయర్స్ పాల్గొన్నారు.

ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీసులకు ప్రత్యేక శిక్షణ

ఎస్పీ మల్లిక గర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ :
రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గురువారం ఒంగోలులోని డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌లో ఎన్నికల విధివిధానాలు, ఎన్నికల నిబంధనల నియమావళి, ప్రామాణికాబద్ధంగా పనిచేయు విధానాలు, కీలకమైన భద్రత, బందోబస్త్ చర్యలు తదితర అంశాలపై 3వ బ్యాచ్ పోలీస్ అధికారులకు, సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు. ఎన్నికల ప్రక్రియ సహజవుగా జరిపేందుకు నిర్వర్తించాల్సిన విధి విధానాలు, అమలు చేయాల్సిన నియమ నిబంధనలు, ప్రవర్తనా నియమావళి, ఎలక్షన్ సంబంధిత చట్టాలు, నేరాలు, ఎన్నికల్లో నగదు, మద్యం అక్రమ రవాణా, అక్రమ ఆయుధాలు, ఇతర ప్రభావిత వస్తువులకు అడ్డకట్ట వేసే చర్యలు, సున్నితమైన, సమస్యాత్మక/అతి సమస్యాత్మక ప్రాంతాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, పోలీస్ శాఖ తీసుకోవాల్సిన భద్రత చర్యలు, పటిష్ట బందోబస్తు ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. రాబోవు ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిపించేలా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎలక్షన్ నోటిఫికేషన్ వెలువడిన దగ్గరనుండి ఎన్నికలు పూర్తిస్థాయిలో ముగిసే వరకు ఎన్నికల కమిషన్ నియమ నిబంధన మేరకు తమకు కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసు కోవాలని, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించుటకు కృషి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ డీఎస్పీ బి.మరియాదాసు, ట్రాఫిక్ డిఎస్పీ వి శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ రామరాజు, మార్కాపురం డిఎస్పీ వీర రాఘవరెడ్డి, దిశ డిఎస్పీ సీహెచ్ శ్రీనివాసరావు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

'విశాలాంధ్ర' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన స్వామి

విశాలాంధ్ర-శింగరాయకొండ :
విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్‌ను కొండేపీ ఎమ్మెల్యే డోల బాల వీరాంజనేయస్వామి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక విలువలు నిబద్ధతతో గత 70 సంవత్సరాలుగా పేపర్ నిర్వహించబడటం సంతోష దాయకమని అన్నారు. మీడియా వ్యవస్థ ఎంత పెరిగినా విశాలాంధ్రకు ఉన్న గౌరవం ఎక్కడా తగ్గలేదన్నారు. భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల కార్యదర్శి సీహెచ్ క్రిష్ణతో పాటు

సందాని బాషా, కోనపురెడ్డి సుబ్బారావు, వెంకటేశ్వర్లు, శ్రీను, శంకర్, భాస్కర్, షేక్ సుభాని, సుబ్రమణ్యం, బ్రహ్మయ్య, రమేష్‌తో పాటు శింగరాయకొండ విశాలాంధ్ర విలేఖరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

దమనకాండ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - చీరాల : లక్ష మెదడుల కదలిక అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్క అని కాళోజీ నారాయణ అన్నట్టు పుస్తక రూపం దాల్చిన కారంచేడు, చుండూరు, నీరుకొండ తిమ్మాసముద్రం, చలకుర్తి, వేంపేట చరిత్రలు ప్రజలలో కదలిక తీసుకురావాలని బిఎస్పీ నాయకులు భగత్ సింగ్ అన్నారు. గురువారం చీరాల విజయనగర్ కాలనీలోని రుధిర క్షేత్రం వద్ద బద్ధిపూడి జయరావు రచించిన పి.హెచ్.డి గ్రంధం దమనకాండ పుస్తకాన్ని దుడ్డు సులోచన అధ్యక్షతన

ఆవిష్కరించి, కారంచేడు మృత వీరులైన దుడ్డు ఆలీ సమ్మ, అబ్రహం, వందనం,తేళ్ల మోషే,తేళ్ల యెహోషువ, తేళ్ల ముత్తయ్య దుడ్డు రమేష్‌లకు అంకితం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు షరీఫ్,కాటి మార్కు,దుడ్డు సులోచన పాల్గొన్నారు.

మిరప రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కనిగిరి : మిరప పంటను సాగు చేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి అప్రమత్తంగా ఉండాలని కనిగిరి ఉద్యాన శాఖ అధికారి అంజలి భాయి అన్నారు. గురువారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో మిరప పంటలను పరిశీలించి రైతులకు సూచన సలహాలు చేశారు. మిరపలో సూక్ష్మ పోషకాల లోపం, తామర పువ్వు, తెల్ల దోమ, నల్లిని నివారించడంకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు స్వర్ణ, రైతుల పాల్గొన్నారు.

పామూరులో 13 తేదీ నుంచి మెగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-పామూరు : డాక్టర్ ఉగ్ర అన్న యువసేన ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుండి మెగా క్రికెట్ టోర్నమెంట్ పట్టణంలో నిర్వహించబడుతుందని ఉగ్ర యువసేన నాయకులు తెలిపారు. టోర్నమెంటును కనిగిరి మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభిస్తారు. విజేతలకు మొదటి బహుమతిగా 30116 కె ఆర్ కె ఫౌండేషన్ అధినేత కోటపాటి జనార్దన్ రావు, ద్వితీయ బహుమతిగా 20116 రూపాయలు పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు, మూడవ బహుమతిగా 10116 రూపాయలు దారపనేని సుబ్బారావులు అందజేయబడును. ఆసక్తి కలిగిన క్రీడా కారులు 500 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి టీంను నమోదు చేయించుకోవాల్సిందిగా కోరుచున్నారు. వివరాలకు 8333095978, 8897203686, సంప్రదించాల్సిందిగా నిర్వాహకులు కోరుతున్నారు.

నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగవల్లులను నెత్రానందంగా వేసినవారికీ ముఖ్యఅతిధులు విద్యాశాఖ అధికారులు రఘురామయ్య, రమాదేవిలు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రఘురామయ్య మాట్లాడుతూ బోగి సరదాలేనిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ కొత్త సంవత్సరంలో కొత్త వెలుగులను విద్యార్థుల జీవితాల్లో నింపుతున్న అధ్యాపకులకు అభినందించారు. డాక్టర్ ఝన్సీ, ఎజిఎం పెద్దిరెడ్డి, ఆర్ ఐ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీలతో చర్చలు జరపాలని రాస్తారోకో

విశాలాంధ్ర-దర్శి : అంగన్ వాడీల సమ్మెని ప్రభుత్వం చర్చలు జరిపి, వేతనాలు పెంచి పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెల్లంపల్లి ఆంజనేయులు అన్నారు. 31వ రోజు సమ్మెలో భాగంగా గురువారం కల్వకుంట్ల బాలమ్మ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్ వాడీలకు సంజాయిసీ నోటీసులు పంపిస్తుందని, ఎస్మా చట్టం ప్రయోగించామని, అర్ధరాత్రి 10 గంటల వరకు దరిశి సిడిపిఓ ఆఫీసులో ఉండి బెదిరింపులు చేస్తూ అంగన్ వాడీ భర్తలు, అధికార పార్టీ నాయకుల ద్వారా ఇలా అధికారులు బెదిరించడం ప్రభుత్వ దివాళా కోరుతనానికి నిదర్శనం అని విమర్శించారు. దరిశి సిడిపిఓ ఆఫీసు వద్ద సమ్మె శిభిరం వద్ద సభ జరిపి, పట్టణం ప్రధాన రహదారులలో అంగన్ వాడీలు, అయాలు ప్రదర్శన జరిపి గడియారం స్థంభం సెంటర్‌లో రాస్తారోకో జరపగా ట్రాఫిక్ నిలిచిపోయింది. సమ్మెని వేతనాలు పెంచే వరకు కొనసాగుతుందని, ప్రభుత్వ నోటీసులకు బయపడేది లేదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు నాయకులు తిరపతమ్మ, ప్రశాంతి, నాగమణి, సుజాతా, రంగమ్మ, ఫాతిమా, వెంకటరమణ , విశ్వవాణి, సుబ్బమ్మ, లక్ష్మీదేవి, రైతు, సిఐటియు నాయకులు ఏడు కొండలు, వెంకటేశ్వరరావు, తాండవ రంగారావు పాల్గొన్నారు.

క్రీడాకారులు ప్రతిభను చాటండి

విశాలాంధ్ర - మార్టూరు : క్రీడాకారులు తమలో దాగి ఉన్న ప్రతిభను క్రీడల్లో రాణించి విజేతలుగా ఎదగాలని కొలలపూడి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక హైస్కూల్‌లో హిందూ గౌడ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను సర్పంచ్ ప్రారంభించారు. సంక్రాంతి సందర్భంగా యువకులు గ్రామీణ ఆట కబడ్డీ పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు.మనిషి మానసిక ఉల్లాసానికి దేహదారుఢ్యానికి క్రీడలు దోహదపడు తుందని, గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు నిరుత్సాహ పడకుండా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పోటీలకు ఆర్థిక సహకారం అందించిన దాతలను అభినంది ంచారు. గాలి నాగేశ్వరరావు, తాతా వెంకట్రావు, వార్డు సభ్యులు తాతా శివనగార్జున,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

అద్దంకి వైసీపీ ఇన్‌చార్జి హనిమిరెడ్డి

విశాలాంధ్ర-అద్దంకి : ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని అద్దంకి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి ఆక్రమణదారులను హెచ్చరించారు. శింగరకొండ వద్దగల అభయాంజనేయ స్వామి దేవాలయం వెనుక ఇటీవల కొందరు య-1-20 సెట్ల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి చదును చేశారు. ఆక్రమిత భూమిని గురువారం హనిమిరెడ్డి పరిశీలించారు. హనిమిరెడ్డి మాట్లాడుతూ అద్దంకి ప్రాంతంలో ఎవరైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే వారిని ఉపేక్షించేదిలేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ భూముల ఆక్రమణల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన అక్రమార్కులపై విచారణ జరిపి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ జివి.సుబ్బారెడ్డికి హనిమిరెడ్డి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు,స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం సంతకాల సేకరణ

విశాలాంధ్ర-అద్దంకి : భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయం మహా శిల్పానికి మద్దతుగా గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద వైకాపా అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి సంతకాల సేకరణ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ, కమీషనర్ శ్రీనివాసులు, వైస్ చైర్మన్‌లు దేసు పద్మేష్, పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, వార్డు కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ఆవేదన..కొనసాగుతున్న దీక్షలు

విశాలాంధ్ర - రేపల్లె : అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు పాల్పడుతుందని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా నాయకురాలు వై.కనకదుర్గ ఆవేదన వ్యక్తం చేశారు. రేపల్లె తాలూ కా కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి) ఆధ్వర్య ంలో నిరవధిక సమ్మె 31వ రోజుకు చేరగా రిలే నిరాహారదీక్షలు 4వ రోజు కొనసాగుతున్నాయి.నెల రోజులకు పైగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల కనీస వేతనంపై రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరి స్తుండడంతో ఆకలి మంటలను చల్లార్చుకోవడానికి వారి గడ్డి తిని బతకాలా అంటూ సమ్మె శిబిరంలో గురువారం వరిగడ్డి తిని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కనకదుర్గ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలపై చర్చలకు పిలిచి వేతనాల విషయాన్ని చర్చించకుండా కాలయాపన చేస్తూ వేతనాలు పెంచేది లేదంటూ బెదిరింపులకు గురిచేస్తే ఆకలి మంటలను తీర్చుకోవడానికి వరిగడ్డి తినాలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాలూకా కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రిలే నిరాహారదీక్షలకు రేపల్లెలోని అరుణశ్రీ దివ్యాంగుల సేవా సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతును తెలిపింది.గురువారం దీక్ష శిబిరాన్ని సంక్షేమ సంఘం సభ్యురాలు వసుంధరా దేవి ప్రారంభించారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటాని కొనసాగించాలని పిలుపునిచ్చారు. సంక్షేమ సంఘం అధ్యక్షులు జానం మురళీకృష్ణ, అడిగోపుల ప్రసాద్,షేక్ ఖాదర్ వలి,దోవా గోపి,ఎన్. ఓబులేశ్వరరావు, ఆళ్ళ వెంకటేశ్వరరావు, ఎ.మధు సూదనరావు, అసోసి యేషన్ నాయకులు మోహన్ రాణి,స్వప్నకుమారి, క్రీస్తుదానమ్మ, ఆదీనా, పద్మావతి, ఎ.భవాని,చిట్టి దుర్గ, టజయలక్ష్మి, కె.వెంకటేశ్వరమ్మ, రత్న కుమారి పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో సంక్రాంతి సంబరాలను తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ఉట్టిపడేలా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సి.హెచ్. శ్రీధర్ అధికారులు ఆదేశించారు. కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహణపై గురువారం జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా కలెక్టరేట్ ప్రాంగణాన్ని సుందరంగా తయారు చేయాలని చెప్పారు. ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలను నిర్వహించాలని చెప్పారు.ఈ సమావేశంలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ ,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్ డిఎంహెచ్ఓ విజయమ్మ, గృహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాదు, పంచాయ తీరాజ్.ఎస్ఇ హరి నారాయణ,పౌరసరఫరాలశాఖ డిఎస్ఓ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - బాపట్ల : స్థానిక మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో అలరించి పలు సాంస్కృతిక కార్యక్రమాలైన కోలాటం,భోగి మంటలు, రంగవల్లులు వివిధ రకాల నృత్య ప్రదర్శనలతో అలరించారు. కాలేజీ మేనేజ్మెంట్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ముందు ఉండా లన్నారు. మానం మల్లేశ్వరి జడ్జిగా వ్యవహరించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎంపిక చేశారు. కళాశాల యాజమాన్యం విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రటరీ మానం నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ దోప్పలపూడి రామ్మోహనరావు,గెల్లి దిలీప్ కుమార్, కరస్పాండెంట్ జాయింట్ సెక్రటరీ కొమినేని హరి పద్మ ప్రసాద్,ట్రెజరర్ తాళ్ళూరి రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు వైస్ ప్రిన్సిపాల్ ఐ.హరిత, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలుగా విజయలక్ష్మి

విశాలాంధ్ర - చీరాల : దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయాక దేశాభివృద్ధి కుంటుపడిందని కులాల పేరిట ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్నారని పార్టీలో పదవి పొందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చీరాల కాంగ్రెస్ ఇంచార్జి దేవరపల్లి రంగారావు అన్నారు.గురువారం డ్రైనేజ్ గెస్ట్ హౌస్‌లో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు యానిగ్రేస్ ఆధ్వర్యంలో చీరాల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా తేళ్ల విజయలక్ష్మిని నియమిస్తూ నియామక పత్రాన్ని ఇంచార్జి దేవరపల్లి రంగారావు అందజేశారు. రంగారావు మాట్లాడుతూ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అందరూ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావాల న్నారు. మాజీ కేంద్రమంత్రి జేడీ శీలం,రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు ఆదేశాల మేరకు తేళ్ల విజయలక్ష్మిని పట్టణ మహిళ అధ్యక్షురాలిగా నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో యాని గ్రేస్,బి.విజయ్, పి.బుజ్జిరాజు, మేరుగా రమేష్ బాబు, జెవిఎస్బి.కుమార్, పి.రమేష్, దేవరపల్లి అరవింద్,రహమత్ అలీ,షేక్ మస్తాన్ వలి,ధనలక్ష్మి,దేవ కృప తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను అక్షరరూపంలో చెప్పేదే 'విశాలాంధ్ర'

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రజల సమస్యలను అక్షర రూపంలో ప్రభుత్వానికి చేరవేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల పక్షాన నిలిచే పత్రిక విశాలాంధ్ర పత్రిక అని బాపట్ల పట్టణ సీఐ యు.శ్రీనివాసరావు తెలిపారు. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో విశాలాంధ్ర జాతీయ తెలుగు దినపత్రిక విశాలాంధ్ర- 2024 క్యాలెండర్ సీఐ శ్రీనివాసరావు, పట్టణ ఎస్సై రఫీలతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మిక, కర్షక, ప్రజా సమస్యలను అక్షర రూపంలో నిలదీస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న పత్రిక విశాలాంధ్ర దినపత్రిక అని అన్నారు. ప్రజల సమస్యలను అన్ని కోణాల్లో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండి తెలియజేయడంలో ముందుందన్నారు. రానున్న రోజుల్లో విశాలాంధ్ర దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని సీఐ ఆకాంక్షించారు. హెడ్ కానిస్టేబుల్ కరిముల్లా, స్టేషన్ సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు మద్దతు తెలిపిన బీఎస్పీ నాయకులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గత 28 రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలకు చేస్తున్న ధర్నాకు బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, ఇన్చార్జి కొచ్చెర వినయరాజులు గురువారం వారికి మద్దతు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద జరుగుతున్న అంగన్వాడి ఆయాలకు నిరసన దీక్షస్థలి వద్ద సంఘీభావం తెలిపి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుద్దే రాజారావు, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పర్వ కోటయ్య, విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు రేగులగడ్డ చంద్రశేఖర్, సలగల చంటి బాబు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మార్కాపురం : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక సీతారామశాస్త్రి వైద్యశాలలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు డాక్టర్ బి శరత్, వేమన డిగ్రీ కళాశాల గణిత అధ్యాపకులు జంకే సుబ్బారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్, ఎస్ఎండి రఫీ, ఉదయగిరి వెంకట్రావు, కొండే పోగు ప్రదీప్ కుమార్, అర్ విప్లవ కుమార్, కందుల నారాయణరెడ్డి, నాగేళ్ల రమేష్, జె శేఖర్, సంకుల అనిల్, పాల్గొన్నారు.

గుడిపాటిపల్లిలో క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-వెలిగండ్ల : గుడిపాటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మెగా క్రికెట్ టోర్నమెంటును సర్పంచ్ కటికల రిబ్కావెంకటరత్నం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను ఉత్సాహపరిచేందుకు క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని అన్నారు. ఈ క్రమంలో వైసిపి నాయకులు కటికల వెంకటరత్నం బ్యాటింగ్ ఆడి యువతలో ఉత్సాహాన్ని పెంపొందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగేశ్వరరావు క్రీడాకారులు పాల్గొన్నారు.

టీడీపీ-జనసేన ప్రభుత్వంతోనే రాష్ట్రానికి స్వర్ణయుగం:ఎమ్మెల్యే గొట్టిపాటి

విశాలాంధ్ర-అద్దంకి : టీడీపీ-జనసేన ప్రభుత్వం తోనే రాష్ట్రానికి స్వర్ణయుగం సాధ్యమని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం జొన్నతాళి ఎమ్మెల్యే రవికుమార్ అతిథిగృహం నందు కొరిశపాడు,జె,పంగులూరు మండలం చిన మల్లవరం గ్రామాల బూత్ ఇన్చార్జ్ పేజీ నేస్తం సభ్యులతో సమీక్షించారు.ఈసందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు కార్యక్రమం ఈనెల20లోపు పూర్తి చేయాలన్నారు.గ్రామాలలోని తెదేపా శ్రేణులందరు రోజుకు ఒక వార్డు చొప్పున కలసి సూపర్ సిక్స్ పధకాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి వెళ్ళి వివరించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని,బూత్ కన్వీనర్లు ఓటరు నమోదు జాబితాను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తతతో వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో పనిచేసే నేతలకే భవిష్యత్‌లో పెద్దపీట వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

అప్రమత్తతోనే మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట

మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్

విశాలాంధ్ర-కనిగిరి : ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటే మానవ అక్రమ రవాణా సాధ్యపడదని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అన్నారు. గురువారం జాతీయ మానవ అక్రమ రవాణా దినోత్సవం ను పురస్కరించుకొని ఇందిరా కాలనీలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డ్రగ్స్, ఆయుధాల అక్రమ రవాణా తర్వాత ప్రపంచంలో మూడో అతిపెద్ద వ్యవస్థీకృత నేరంగా మానవ అక్రమ రవాణా అవతరించిందని అన్నారు.46శాతం మహిళలు అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. ఇందుకు ఆర్థిక ఇబ్బందులు, నిరక్షరాస్యతే ప్రధాన కారణమన్నారు.సినిమాల ఆశ, అధిక జీతాలకు ఎందరో బాలలు, మహిళలు ఆకర్షణకు లోనై అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు.ఇంటర్నెట్ వాడకం వల్ల అపారమైన ప్రయోజనాలు ఉన్నట్టే ప్రమాదం కూడా పొంచి ఉందని అన్నారు. అందుకే సోషల్ మీడియా వాడకంలో తల్లిదండ్రులు ఎప్పుడూ తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని స్కూలు కాలేజీలు ఇంటర్నెట్ వాడకం ద్వారా జరిగే నష్టాలు మానవ అక్రమ రవాణాకు జరుగుతున్న ప్రయత్నాలు గురించి అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని అన్నారు. బాలలు అక్రమ రవాణాకు గురైతే చైల్డ్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్కు, మహిళలు అక్రమ రవాణాకు గురైతే 100 టోల్ ఫ్రీ నెంబర్ పోలీస్ వారికి తెలియజేయాలనని పారా లీగల్ వాలంటీర్,ఎస్ బి సి సి జిల్లా సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు,రిటైర్డ్ టీచర్ బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు చక్కా బాలకృష్ణ,పారా లీగల్ వాలంటీర్ నవ కుమార్, గొరిగే లక్ష్మీనారాయణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలు, పేకాట రాయుళ్లపై పోలీసుల ఉక్కుపాదం

విశాలాంధ్ర-తర్లుపాడు : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలో కొందరు ఆకతాయిలు కోడ పందేలు, పేకాటలు, జూదం లాంటి అ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై ఉక్కు పాదం మోపక తప్పదని తర్లుపాడు మండల ఎస్సై వేముల సుధాకర్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాలలో ప్రజలుసాంప్రదాయబద్ధమైన ముగ్గుల పోటీలు, పాటల పోటీ లాంటి క్రీడలునిర్వహించుకొని వాటి ద్వారా గ్రామ ప్రజలు వినోదాన్ని, సంతోషాన్ని పంచుకోవాలన్నారు. అలా కాకుండా సంక్రాంతి పండుగను అడ్డుపెట్టుకొని ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. పండుగ సందర్భంగా ఇండ్లకు వచ్చిన బంధుమిత్రులతో కుటుంబమంతా సుఖ, సంతోషాలతో ప్రతి ఒక్కరూ మెలగా లని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి ముగిసేంత వరకు మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు కట్టు దిట్టమైన పోలీ సుల బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల ప్రజ లందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి కుటుంబ సభ్యులందరూ సంక్రాంతి పర్వదినాన్ని కనుల పండుగగా చేసుకొని ఆనందాన్ని పంచుకోవాలని హితవు పలికారు.

రాజుకుంటున్న ఎన్నికల వేడి

విశాలాంధ్ర-తాడికొండ : తాడికొండ నియోజకవర్గంలో ఎన్నికల వేడి రాజుకుంటుంది. రాజకీయ పార్టీలు ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు నానా ఆగచాట్లు పడుతున్నారు. సంక్రాంతి అనంతరం ఇక పూర్తిగా ఎన్నికల ప్రచారానికి సన్నద్ధం అవుతున్నారు. నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వైసీపీల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఇప్పటికే వైసీపీ నుంచి తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ప్రత్తిపాడు శాసనసభ్యులు మేకతోటి సుచరితను నియమించారు. ఆమె తమ కార్యక్రమాలను చేస్తూ ముందుకు సాగుతున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ తన కార్యక్రమాలను చేసుకుంటూ ముందుకు సాగుతు న్నారు. గతవారం రోజుల క్రితం తాడికొండ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జనసేన తెలుగుదేశం పార్టీ సమన్వయ సమావేశం జరిగింది. జనసేన, తెలుగుదేశం పార్టీలు సమన్వయంతో ముందుకు సాగాలని తెనాలి శ్రావణ్ కుమార్ సూచించారు. ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, కేసులు మొదలైన విషయాలను ప్రజలకు వివరించి తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేయాలని ఆదేశించారు. ఇటీవల బీజేపీ నాలుగు మండలాలకు సంబంధించి పార్టీ అధ్యక్షులను నియమించింది. తాడికొండ మండలంలో వికసిత్ భారత్ పేరుతో తమ కార్యక్రమాలను చేసుకుంటూ ముందుకు సాగుతు న్నారు.

సీపీఐ, సీపీఎం ప్రజా సమస్యలపై ఆందోళ నలు కొనసాగిస్తున్నారు. అలాగే ఆయా మండల కేంద్రాలలో కొనసాగుతున్న అంగన్‌వాడీ దీక్షలకు మద్దతుగా నిలుస్తున్నారు. బీఎస్పీ నాయకులు ప్రధానంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కాలనీలో తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పార్టీలు మారే పరిస్థితి కనిపించడం లేదు. రాజకీయ పార్టీలు ఎవరు పని వారు చేసుకుంటూ ముందుకు వెళుతున్నారు.

ఉల్లాసంగా... ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-మంగళగిరి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యాన నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగు తున్న నియోజకవర్గ స్థాయి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు. మూడో రోజైన గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 12 జట్ల మధ్య 6 మ్యాచ్‌లు జరిగాయి. యర్రబాలెం నారా లోకేష్ వర్సెస్ థండర్స్ (తాడేపల్లి టౌన్) మధ్య జరిగిన మ్యాచ్‌లో థండర్స్ జట్టు విజయం సాధించింది. జీటీ (చినకాకాని) వర్సెస్ కొత్తపేట లెవెన్(మంగళగిరి టౌన్) మధ్య జరిగిన మ్యాచ్‌లో కొత్తపేట లెవెన్ జట్టు గెలుపొందింది. ఆర్సీయం యూత్ (ఆత్మకూరు) వర్సెస్ పెనుమాక వారియర్స్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పెను మాక వారియర్స్, ఫ్రెండ్స్ యూత్ నూతక్కి (ఆత్మకూరు) వర్సెస్ కేకే యూత్ (కొలనుకొండ)ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఫ్రెండ్ యూత్ నూతక్కి జట్టు, ఉడా వారియర్స్ వర్సెస్ డౌన్ గల్లీ యూత్ (మంగళ గిరి 13వ వార్డు) మధ్య జరిగిన మ్యాచ్‌లో డౌన్ గల్లీ యూత్, లెజెండ్స్ లెవెన్ వర్సెస్ మినీ వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో లెజెండ్స్ లెవన్ జట్టు విజయం సాధించాయి. కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు , ట్రోఫీ అందజేశారు.

కోడిపందాలు,పేకాట ఆడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర- టంగుటూరు: సంక్రాంతి పేరుతో సాంప్రదాయ క్రీడలని అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని టంగుటూరు యస్సై.యస్.కె.ఖాదర్‌భాషా తెలిపారు. జూదం అనే వ్యసనం ప్రజల యొక్క జీవితాలను నాశనం చేస్తుందని, కోడిపందాలు,పేకాట నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అసాంఘీక కార్యకలా పాలల్లో పాల్గొనేవారిని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించబోమని, కోడికత్తుల తయారీదారులు,పేకాట నిర్వహకులపై బైండోవర్ కేసులు నమోదుచేస్తామన్నారు. గట్టి నిఘా ఉంటుందని హెచ్చరించారు.

ఎన్నికల విధులలో ఉపాధ్యాయులను తీసుకునే ప్రక్రియను స్వాగతించిన సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లో జరగబోవు ఎన్నికలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా టీచర్లను నియమించాలని చీఫ్ ఎలక్షన్ కమిషన్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లుగా సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి డాక్టర్ రమేష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా రూప కల్పనలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిని వినియోగించడం వలన ఓటర్ల జాబితా లోపభూయిష్టంగా తయారయిందని, అధికార పార్టీ నేతల జోక్యం వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిపై ఎక్కువగా ఉండటం వల్ల అనేక విమర్శలకు తావిచ్చినట్లుందన్నారు. ఎలాంటి అనుభవం లేని సచివాలయ సిబ్బందిని బూత్ లెవెల్ ఆఫీసర్లుగా నియమించడం, వీరు ప్రత్యక్షంగా, పరోక్షంగా అధికార పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములు కావటాన్ని గమనించిన సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సుప్రీంకోర్టులో ఎన్నికల విధులలో వాలంటీర్లను, సచివాలయ సిబ్బందిని వినియోగించరాదని కోరుతూ పిటిషన్ వేయడం, ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టులో విచారణకి రావడం జరుగుతుందని ఆ ప్రకటనలో వివరించారు. వివిధ రాజకీయ పార్టీలు ఈ సమస్యను చీఫ్ ఎలక్షన్ కమిషన్ బృందానికి తీసుకొని రావడం ద్వారా ఎన్నికల కమిషన్ స్పందించి ఈ నెల 12వ తేదీ లోపు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ వివరా లను ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. భారత ఎన్నికల సంఘం నిర్ణయాన్ని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్య వాదులు స్వాగతించాలని కోరారు. జనవరి 22న విడుదలయ్యే ఓటర్ల జాబితాలో లోపాలను సరిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులకు ఇవ్వాలన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగే అవకాశం ఉన్న వాలంటీర్లకు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ఎలాంటి ఎన్నికల విధులు అప్పగించరాదని సిటిజన్ ఫర్ డెమోక్రసీ గతంలోనే భారత ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ఎన్నికల అధికారికి సూచించిందని వారు వెల్లడించారు.

కానిస్టేబుల్ కుటుంబానికి రూ.లక్ష చెక్కు అందజేత

విశాలాంధ్ర-గుంటూరు : ఫిరంగిపురం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసిన రాజేష్ అనారోగ్యంతో బాధపడుతూ గత సంవత్సరం అక్టోబర్ నెల లో మరణించారు. కార్పస్ ఫండ్ క్రింద ఒక లక్ష రూ. చెక్కును జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ రాజేష్ సతీమణి జ్యోతికి గురువారం అందజేశారు. కార్యక్ర మంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ రత్న స్వామి, మినిస్టీరియల్ స్టాఫ్ ఇన్‌చార్జ్ ఏఓ వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ రమాదేవి, సీఐ వాసు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాణిక్యరావు పాల్గొన్నారు.

యధేచ్ఛగా ప్లాస్టిక్ వాడకం

- నిత్య జీవనంలో భాగమైన ప్లాస్టిక్ సంచులు
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు బేఖాతర్
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు
- చేతి చెంచులే వాడుదాం ప్లాస్టిక్ సంచులను వదిలేద్దాం

విశాలాంధ్ర-పీసీపల్లి : పర్యావరణానికి మానవాళి మనుగడకు ప్లాస్టిక్ సంచుల వినియోగం పెద్ద సవాలుగా మారింది. వీటివల్ల భవిష్యత్తులో ప్రజలు విపత్కర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. మనిషి జీవితంలో ప్లాస్టిక్ ఓ భాగమైపోయింది. వినియోగం నానాటికీ పెరిగిపోతోంది. దీంతో ఇప్పటికే వాతావరణంలో ప్రమాదకర మార్పులు చోటుచేసుకుంటున్నాయి. భూతాపం పెరిగిపోతోంది. వర్షాలు సక్రమంగా పడకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. ఇప్పటికైనా మార్పు రాకుంటే పెను సవాళ్లను ఎదుర్కోక తప్పదు దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధించాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అంతేకాకుండా ప్లాస్టిక్ వాడకాన్ని 2022 సంవత్సరం చివరి వరకు పూర్తిగా నిషేధించాలని అధికారులు తెలియజేసినా కనిగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో గ్రామాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. మండల కేంద్రంలో హోల్సేల్ దుకాణాల యజమానులు మరీ ఎక్కువగా వినియోగిస్తున్నారు ప్రజలు ఎక్కడపడితే అక్కడ పడేసి కవర్ల వల్ల చెరువులు కుంటలు వాగులలో కలవడంతో పలువురు రోగాలబారిన పడుతున్నారు. అయినా ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు.

చేతి సంచులు వాడుదాం :-

ఇంటి నుండి చేతితో గుడ్డ సంచిని తీసుకొని బజారుకి బయలుదేరడం ఇప్పుడు ప్రతి ఒక్కరికి నామోషీగా మారింది. అలా సరదాగా సూపర్ మార్కెట్‌లోకి వెళ్లి కాసేపు కాలక్షేపం చేసి రెండు వస్తువులను కొని బ్యాగ్లో వేసుకొని రావడం ఒక ఫ్యాషన్గా మారిపోయింది. ఇక పాల ప్యాకెట్ ని కూడా క్యారీబ్యాగ్ లోనే పట్టుకునే సుకుమారం మరికొందరిది సరదాగా సున్నితత్వం కానీ క్యారీ బ్యాగుల వాడకం పర్యావరణానికి తీరని హాని కలుగుతుంది క్యారీ బ్యాగులు ఒక పట్టాన మట్టిలో కలసి పోవు కాలం గడిచే కొద్దీ చిన్న చిన్న ముక్కలుగా మారిపోతాయి కానీ అలా నిదానంగా మట్టిలోకి జారుకునే సమయంలో క్యారీ బ్యాగులు వెలువరించే రసాయనాలు అక్కడ సారాన్ని పాడుచేస్తాయి పీల్చేగాలి కలుషితం అవుతుంది తద్వారా కొన్ని కోట్ల ప్లాస్టిక్ బ్యాగులు సముద్రంలో కలుస్తున్నాయి ఇప్పుడు నగరంలో ఎక్కడ చూసినా ఈ క్యారీ బ్యాగ్లు తేలుతూ కనిపిస్తుంటాయి వీటిని ఆహారంగా నీటి జంతువులు తిని ప్రాణాలు పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి దీనికితోడు నగరాలలో డ్రైనేజీలలో ఎప్పటికప్పుడు పేరుకుపోతున్న క్యారీ బ్యాగులు ఒకసారి వరదలకు కూడా కారణమవుతున్నాయి. మిగిలిపోయిన ఆహారాన్ని క్యారీ బ్యాగ్ లో ముడివేసి పారవేయడం మనకి ఉన్న అలవాటు ఆహారం కోసం ఆవులు, కుక్కలు, గేదెలు వంటి జంతువులు ప్లాస్టిక్ సంఖ్యలను అధిక సంఖ్యలో కూడా తినేస్తూ ఉంటాయి ఫలితం జీర్ణాశయంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ సంచుల వలన జంతువులు చనిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. కొన్ని ప్రదేశాలలో క్యారీ బ్యాగులు మొదలు పల్చని గుడ్డతో చేసిన సంచులు లేకపోతే

కాగితంతో చేసిన సంచులు, అందుబాటులో ఉంటున్నాయి అవకాశం ఉన్నప్పుడు అలాంటి ప్రత్యామ్నాయాలను వినియోగించుకోవాలి ఓ చేతితో గుడ్డ సంచి మరో చేతితో గొడుగు ఇది ఆనాటి తరం అలవాటు. ఏదైనా కొనాల్సి వస్తే తెచ్చుకునేందుకు ఉపయుక్తంగా ఉంటుందని ఎండైనా వానైనా రక్షణ ఇస్తుందని గొడుగును పెట్టుకునేవాళ్ళు వ్యక్తిగతమైన అలవాట్ల వల్ల మనిషి తనకు తాను మేలు చేసుకోవడం తో పాటు పర్యావరణాన్ని కాపాడే వారు. కాలంతో పాటు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాక ఇప్పుడు ఈ రెండింటిని పట్టుకోవడం ఈతరం నా ముసిగా భావిస్తుంది దీంతో అధిక శాతం ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోయింది. ఈ అనర్ధదాయకం అలవాటు వల్ల మనిషి తాను కూర్చున్న కొమ్మను నరుక్కున్న పరిస్థితి ఏర్పడింది. భూతాపం పెరిగిపోవడానికి, పర్యావరణం కలుషితం కావడానికి, వ్యక్తిగతంగా మనిషి అనారోగ్యం బారిన పడేందుకు ప్లాస్టిక్ వాడకం ప్రధాన కారణంగా మారింది. అంటే మనం ఎంతటి ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణిస్తున్నమో అర్థమవుతుంది. ప్లాస్టిక్ వాడకం తీవ్రం కావడంతో పర్యావరణానికి పెనుముప్పుగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా వేల కోట్ల ప్లాస్టిక్ సంచులను వినియోగిస్తున్నారు. జిల్లాలో 100% ప్లాస్టిక్ సంచుల పై నిషేధం ఉన్నా మార్కెట్స్, చిల్లర వర్తకులు చేపలు చికెన్ మాంసాహారం కూరగాయల వ్యాపారులు అత్యంత ప్రమాదకరమైన ప్లాస్టిక్ సంచులను నేటికీ వినియోగిస్తున్నారు. వీటిని అడ్డుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో జిల్లాలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ వస్తువుల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే చెరువులు, నదులలో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతున్నాయి. దీంతో ప్రకాశం జిల్లాలో ప్లాస్టిక్ నిషేధం చట్టాలు అమలు కావడంలేదు. గ్రామాల్లో పట్టణాల్లో ప్లాస్టిక్ సంచులు అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సిన అధికారులు కొన్ని రోజుల తనిఖీలు నిర్వహించి తర్వాత మర్చిపోయారు.

పలుచని సంచులతోనే ముప్పు :-

ప్రాథమికంగా ప్లాస్టిక్ హానికరమైనది కాదని కొందరు నిపుణులు చెబుతున్నా కాలక్రమేణా పలుచని కవర్ల తయారీ వాటి వినియోగం ఎక్కువైపోయింది. దీంతో అక్రమార్జన కోసం వ్యాపారులు నిబంధనలు తుంగలో తొక్కి ప్రమాదకరమైన రసాయన రంగులు కలిపి ప్లాస్టిక్ కవర్లు తయారు చేస్తున్నారు ఈ రసాయన రంగుల్లో ఆరోగ్యానికి హాని కలిగించే కాడ్మియం, సీసం వంటివి అధికంగా ఉంటున్నాయి. ఇవి భూమిలో కలిసిపోయే భూసారాన్ని సైతం చేస్తూ పర్యావరణానికి పెనుముప్పుగా మారుతాయి. దీంతో మానవాళి మనుగడకు ప్రమాదం ముంచుకొస్తోంది. కాలువలు మూసుకుపోవడం భూగర్భజలాలు కలుషితం కావడంతో పాటు వీటిని పశువులు తినటం వల్ల మృత్యువాత పడుతున్నాయి క్యాన్సర్ కారకం ప్లాస్టిక్ వినియోగం అంటూ ఓ వైపు ప్రభుత్వం మరోవైపు వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రజల్లో చైతన్యం కొరవడింది మరోవైపు వ్యాపారులను ప్రశ్నిస్తే తయారుచేస్తున్న కంపెనీలను ప్రభుత్వాలు మూసివేస్తే తామేమి అమ్మకాలు చేయము కదా అంటూ ప్రజలకు బదులు ఇస్తున్నారు.

చైతన్యంతోనే సమస్యలకు చెక్ :-

ప్లాస్టిక్ వినియోగంలో భావితరాలకు ముప్పు తప్పదని హెచ్చరికలకు ప్రజలు అవగాహనతో మెలగాల్సిన బాధ్యత ఉంది. ప్లాస్టిక్ సంచుల వినియోగం పూర్తిగా నిషేధించడం మంచిది. వాటి స్థానంలో జనపనార సంచులు పేపర్ కవర్లు సంచులను ఉపయోగించడం అలవాటుగా నేర్చుకోవాలి బ్రిటన్ జపాన్ వంటి దేశాల్లో స్పీడ్ గేర్ గా వెలిసే బంగాళదుంపలతో తయారు చేసిన సంచులను వినియోగిస్తూ తమ ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ఉన్నారు. ప్లాస్టిక్ ప్లాస్టిక్ సంచులు వినియోగించిన తర్వాత ఎక్కడపడితే అక్కడ పారవేయడం పంచాయతీ మున్సిపాలిటీలకు ఓ సవాలుగా మారింది.

పట్టించుకోని సంబంధిత అధికారులు :-

ప్లాస్టిక్ ను నిషేధించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు అధికారులు పట్టించుకోవడం లేదు. అంతే కాకుండా ప్లాస్టిక్ వాడకం వినియోగంపై ఎలాంటి అవగాహనలు కల్పించడం లేదని ఆరోపణలు బలంగా ఉన్నాయి. మండలంలోని కిరాణా దుకాణాలు హోల్ సేల్ యజమానులు పండ్లు కూరగాయల వ్యాపారులు యదేచ్ఛగా ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నారు. అయినా సంబంధిత శాఖల అధికారులు స్పందించడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. ఈ కవర్ లను ప్రజలు ఎక్కడ పడితే అక్కడ పడేయడంతో అవి చెరువులు కుంటలు, వాగులలో కలుస్తున్నాయి. నీళు కలుషితం కావడంతో పాటు పలువురు భారీ రోగాల బారిన పడుతున్నారు. దీంతో ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కిరాణా దుకాణాలలో తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ నిషేధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - వేటపాలెం : కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను కొనసాగిస్తూ ముందుకు వెళుతున్న ఏకైక పత్రిక విశాలాంధ్ర అని వివేక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ అన్నారు. గురువారం 2024 సంవత్సర విశాలాంధ్ర క్యాలెండర్ ను వివేకా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పత్రికా పోటీ ప్రపంచంలో ఇతర పత్రికలకు దీటుగా విశాలాంధ్ర పాఠకులకు అనుగుణంగా వార్తలు అందిస్తూ అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు పొందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్,సీపీఐ నాయకులు శ్రీమన్నారాయణ చీరాల,వేటపాలెం మండల రిపోర్టర్లు గుమ్మడి సూర్య ప్రకాష్,గుడిమోటి అశోక్ చీరాల రురల్ రిపోర్టర్ కళ్యాణ్ పాల్గొన్నారు.

సేవేంద్రుడు...ఈ నరేంద్రుడు

- సకలమత బాంధవుడిగా నరేంద్రవర్మకు ప్రత్యేక గుర్తింపు
- వర్మను అక్కున చేర్చుకుంటున్న అన్నీ వర్గాల ప్రజలు
- నరేంద్రవర్మకు జై కొడుతున్న బాపట్ల ప్రజానీకం
- రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్రుడిదే పై చేయి

విశాలాంధ్ర - బాపట్ల : వేగేశన నరేంద్రవర్మ ఈ పేరు వింటే ఆదపలో ఉన్న వారికి చేయూత నివ్వటం బాధలో ఉన్న వారిని అక్కున చేర్చుకుని ఆదరించటం కష్టాల్లో ఉన్న వారిని నేనున్నానని భరోసా ఇవ్వటం దు:ఖంలో ఉన్న వారికి ఓదార్పు ఇవ్వటం ఇటువంటి పదాలు గుర్తుకు వస్తుంటాయి. గత 8 ఏళ్లగా నియోజకవర్గంలో అన్నీ వర్గాల ప్రజలకు సకలమత బాంధవుడిగా వేగేశన ఫౌండేషన్ నెలకొల్పి స్వంత నిధులతో చేయూత నిస్తూ ప్రజల మనస్సుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని చెరగని ముద్ర వేసుకున్నారు.

- స్వంతం పరిశ్రమలు నెలకొల్పి 5 వేల కుటుంబాలకు ఉపాధి కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు. అదేవిధంగా నియోజక వర్గంలో తాగునీటి కొరతను గుర్తించి ప్రత్యేకంగా వాటరం ప్లాంటంను ఏర్పాటు చేసి ఇంటి వద్దేకే 5 రూపాయలకే 25 లీటర్ల నీటిని సరఫరా చేస్తూ అపరభగీరధుడిగా పేరు తెచ్చుకున్నారు. పట్టణంలోనిల పార్టీ కార్యాలయం వద్ద అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి ప్రతి రోజు సుమారు 350 మందికి ఉచిత భోజనం 450 రోజుల నుంచి

నిర్వీరామంగా అందిస్తూ అన్నదాతగా నిలిచారు.

- తన వ్యాపార వ్యక్తిత్వంలో ఇప్పటి వరకు ఎటువంటి అక్రమాలు, అన్యాయాలు చేయకుండా పూర్తి నిరాడంబరతతో, సామాజిక సేవలో, స్వంత కుటుంబీకుడిగా ఎదుటి వారితో మాట్లాడుతూ మాటలలో మాధుర్యతను కనబరిచే సాధు స్వభావిగా నరేంద్ర వర్మ నిలిచారు అనటంతో ఎటుంటి అతిశయోక్తి లేదు. విధ్యార్ధులకు ఉచితంగా నోట్‌బుక్స్ అందిస్తూ విద్యను ప్రోత్సహించటం నరేంద్రర్మ గొప్పతనం.
- గత 8 ఏళ్లుగా ప్రజా సేవలో పరిపూర్ణంగా పేరు తెచ్చుకున్న వర్మ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న టీడీపీని నియోజకవర్గంలో గెలిపించాలనే లక్ష్యంతో తన అదిష్టానం నచ్చిన మెచ్చిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలు చక్రాలు ఊడిపోయి మూలనబడ్డ సైకిల్ని తిరిగి అధికారంలోకి తీసుకు రావటం ఒక్క నరేంద్రవర్మకే సాధ్యమవుతుందని నియోజకవర్గ ప్రజలకు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. నిరంతర ప్రజా సేవకుడు ఈ నరేంద్ర వర్మ. రాబోయే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో కచ్చితంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల ఎమ్మెల్యేగా నరేంద్ర వర్మకు విజయం వరిస్తుందని బాపట్ల ప్రజానీకం ముక్త కంఠంతో తెలియజేస్తున్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

అంగన్‌వాడీల న్యాయపోరాటాలకు సీపీఐ నాయకులు సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : అధికార కుర్చీ కోసం అంగన్‌వాడీ ఉద్యోగులకు జీతాలు పెంచుతానని చెప్పిన సీఎం జగన్మోహన్ రెడ్డి ఆ దిశగా అడుగులు వేయకపోగా వారి సమస్యల కోసం 31 రోజులుగా న్యాయ పోరాటం చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులపై ఎస్మా ప్రయోగించడం జగన్ నియంతృత పాలనకు పరాకాష్ట లాంటిదని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం యర్రగొండపాలెం లోని ఎన్టీవోలో ఆందోళన చేస్తున్న ఈ దీక్ష శిబిరంలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయబద్ధమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. గత 31 రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించడం మంచిది కాదన్నారు. న్యాయబద్ధ ఆందోళనపై నిషేధం విధిస్తూ, అంగన్‌వాడీ సేవలను అత్యవసర సర్వీసుల కిందకి తీసుకోస్తూ జీవో నెంబర్ 2ను తీసుకురావడం, ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం ఏమాత్రం సమంజసం అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పనికి తగిన వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమ్మె చేసిన కాలానికి వేతనంలో కోత విధించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. నియంతృత్వ పోకడలతో ప్రజా ఉద్యమాలను అనచలేరని అంగన్వాడీల న్యాయ పోరాటానికి సీపీఐ పార్టీ మద్దతు తెలియజేస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా వారి సమస్యల పరిష్కారానికి సామరస్య చర్చలు జరిపి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, వై.వెంకట శివయ్య, పాల్గొన్నారు.

ఉత్కంఠ భరితంగా కబడ్డీ పోటీలు

-విజేతగా నిలిచిన సుంకేసుల జట్టు

విశాలాంధ్ర-పెద్దారవీడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి యువత ఎంతో ఉత్సాహంగా పోటీలలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మండలంలోని వైడిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ పోటీలు చాలా ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. సుంకేసుల, తంగిరాల పల్లె గ్రామాల మధ్య జరిగిన కబడ్డీ పోటీలో ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌ల్లో వరుసగా ఒకటి రెండు సార్లు టై అవ్వగా చివరగా మూడవసారి ఎంతో ఉత్సాహభరితంగా సాగిన పోటీలో తంగిరాల పల్లి, సుంకేసుల గ్రామాల టీములు పోటీ పడగా సుంకేసుల టీమ్ విజేతగా నిలవడంతో ఈ ఉత్కంఠ భరితానికి తెరపడింది. విజేతగా నిలిచిన టీమ్‌కు మండల అధికారులు మండలంలోని ప్రజాప్రతినిధులు,సుంకేసుల సర్పంచ్ గుద్దెపోగు రమేష్, పంచాయతీ కార్యదర్శి ఆర్. పెద్దిరాజు, వైసిపి మండల కార్యవర్గ సభ్యులు గుర్రం ముత్యాలయ్య, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. విజేతలకు మండల ఎస్సై రాజకుమార్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ బలుసుపాటి ఆదియా నాగరాజు, పిఈటిలు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎడ్ల పోటీలను ప్రారంభించిన బైరెడ్డి

విశాలాంధ్ర-దర్శి : మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి 2వ రోజు నిర్వహిస్తున్న ఒంగోలు జాతి ఎడ్ల పందేలు కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రాజకీయ నాయకుడు కోరుకునేది బలమైన వారసత్వం అని పాపం చంద్రబాబు నాయుడుకి మాత్రం వారసత్వమే పెద్ద శాపం అయింది అని నారా లోకేష్ సమర్థుడైతే పవన్ కళ్యాణ్ కలవాల్సిన అవసరం ఏముంది. పురందేశ్వరితో కలిసి బిజెపిని అడుక్కోవల్సిన అవసరం ఏముంది. చంద్రబాబు నాయుడు వస్తే తన ఫ్రెండు పవన్ కళ్యాణ్ గాజు గ్లాసులో క్వాలిటీ మద్యం ఇస్తాడట అని ఆయన విమర్శించాడు. జై జగన్ నినాదాలతో సభ ప్రాంగణం హోరెత్తి పోయింది. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ చెర్మన్ బుచేపల్లి వెంకాయమ్మ, మాజీ శాసన సభ్యులు బుచేపల్లి శివప్రసాదరెడ్డి, కుటుంబసభ్యులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అన్నీ వర్గాలకు సుభిక్ష పాలన

విశాలాంధ్ర - కర్లపాలెం : తెలుగుదేశం పార్టీలోనే అన్నీ వర్గాల ప్రజలకు సుభిక్ష పాలన ఉంటుందని టీడీపీ పార్ల మెంట్ నాయకులు నక్కల వెంకటస్వామి తెలిపారు. టీడీపీ ఇన్‌చార్జి నరేంద్రవర్మ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే నా బాట,భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం గురువారం గణపవరం గ్రామంలో టీడీపీ , జనసేన నాయకులు పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసరాలు తెచ్చుకునే సంచి అందజేశారు. అనంతరం భవిష్యత్‌కు గ్యారెంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురుంచి వివరించారు. టీడీపీ జనసేన పార్టీ నాయకులు ఉన్నారు.

సంప్రదాయ వృత్తిదారులకు జగనన్న తోడు

కలెక్టర్ పి.రంజిత్‌బాషా

విశాలాంధ్ర - బాపట్ల : చిరు వ్యాపారులు, సంప్రదాయ వృత్తిదారులకు జగనన్న తోడు పథకం ఎంతో అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. జిల్లాలోని లబ్ధిదారులకు స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో చెక్కు రూపంలో నగదును జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా,బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి చేతుల మీదుగా అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటోందని తెలిపారు.వీధి వ్యాపారులుగా ఎంతో ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం తోడుగా నిలిచిందని ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జగనన్న తోడు పథకం కింద గతంలో లబ్ధి పొందిన మహిళలకు వడ్డీ రాయితీ సొమ్ము రూ.60.20 లక్షలను నేరుగా 24,953 మంది మహిళల బ్యాంకు ఖాతాలకు విడుదల చేసిందన్నారు. అలాగే ఎనిమిదో విడత కింద జగనన్న తోడు పథకం ద్వారా 12,042 మంది మహిళల బ్యాంకు ఖాతాలకు నేరుగా రూ.12.74 కోట్లు నిధులు విడుదల చేసిందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి సి. హెచ్ కృష్ణ, ఎల్‌డిఎం.శివకృష్ణ, డిఆర్‌డిఏ,మెప్మా అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో ఎన్ ఆర్ అండ్ పీ ఎం హైస్కూల్ మైదా నంలో వాలీబాల్ పోటీలను డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి ప్రారంభించారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.2116 లు ద్వితీయ బహుమతిగా రూ.1516లు ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం రోటరీ కమ్యూనిటీ హాల్ లో ఐదుగురు పేద మహిళలకు నిత్యావసరాలు అందచేశారు. మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, దోగుపర్తి వెంకట సురేష్, బి.హేమంత్ కుమార్, జివై ప్రసాద్, డాక్టర్ బాబూరావు, గుర్రం రాఘవరావు, శంకరరెడ్డి, ప్రభాకర్ విశ్వకర్మ, పూర్ణచంద్రరావు, జాగర్లమూడి సురేష్, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో నాటక రంగాన్ని ప్రోత్సహించాలి

- ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు
- ప్రారంభమైన రాష్ట్రస్థాయి ద్వితీయ నాటక పోటీలు

విశాలాంధ్ర - యద్దనపూడి : గ్రామీణ ప్రాంతాల్లో నాటిక రంగాన్ని ప్రోత్సహించాలని ఒంగోలు ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు అన్నారు. మండలంలోని అనంతవరం గ్రామంలో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ద్వితీయ సంవత్సర నాటక పోటీలను ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. సభాధ్యక్షులుగా కళాపరిషత్ అధ్యక్షులు గుదే పాండురంగారావు వ్యవహరించారు.విశిష్ట అతిథిగా నాటక రంగ పరిశోధకులు మన్నే శ్రీనివాసరావు హాజరైయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేటి యువత కూడా నాటిక రంగంకు ఉన్న విశిష్టతను తెలుసుకోవాలన్నారు.మొదటి రోజు మూడు నాటికలను ప్రదర్శించబడ్డాయి. మొదటి నాటిక ప్రజలలో మానవత్వం మంట కలిసిపోయి జాతి మత ద్వేషాలతో దేశాలు రగిలిపోతూ,వాటి మధ్య నలిగిపోయిన సరిహద్దు ప్రజల జీవితాల గురించి ఆలోచింపజేసే విధంగా ఈ కొత్త పరిమళం నాటిక ప్రేక్షకులను ఆకట్టుకున్నది. రెండవ నాటికిగా కుటుంబంలో డబ్బుకి మనుషులకి మధ్య జరిగిన సంఘటనలో మనిషి మరణించిన తరువాత ఆస్తులకు వెంపర్లాడే పిల్లలను చూసి ఆత్మ ఎంతో క్షోభపడిందో ఆసక్తికరంగా ఆస్తికులు నాటిక ప్రేక్షకులను ఆలోచింపచేసాయి. కొండంత అండ నాటక ప్రదర్శించటం జరిగింది. పరిసర గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరైనారు. పర్యవేక్షణ బాధ్యతలను గుదే తారకరామారావు, గుదే హరి ప్రసాద్ రావు, వెంకటసుబ్బారావు, శ్రీనివాసరావు, కొరటాల వంశీకృష్ణ మద్దినేని జయరామకృష్ణ పోపూరి సుబ్బారావు పెరవల్లి సాంబశివరావు పెరవల్లి కళ్యాణ చక్రవర్తి తదితరులు నిర్వహించారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

విశాలాంధ్ర-పీసీపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడలలో భాగంగా రెండో రోజు రసవత్తరంగా సాగాయి. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొని మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరకదారుఢ్యానికి దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా పోటీలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడలలో పాల్గొనే ఆటగాళ్లతో ముచ్చటించారు. ఈ నెల 20వ తేదీ వరకు మండల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి మండల విద్యాశాఖ అధికారులు మండల అధికారులు స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు సచివాలయాల సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.